## క్లుప్తంగా

### విద్యా విధానంలో లోపాలను సవరించాలి



సిరికొండ: నూతన జాతీయ విద్యా విధానం 2020లో ఉన్న లోపాలను సవరించాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్(డీటీఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు శంతన్ కోరారు. మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బాలయ్యతో కలిసి ఆయన మాట్లాడారు. విదేశీ యూనివర్సిటీల ఏర్పాటును కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలన్నారు. విద్యా, వైద్య రంగాల్లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

### అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక



సిరికొండ: విశ్వం ఎడ్యుటెక్ ల్యాబ్స్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఆదివారం నిర్వహించిన జాతీయస్థాయి అబాకస్, వేదిక్ మ్యాథ్స్ పోటీలలో సత్యశోధక్ పాఠశాల విద్యార్థులు ఇద్దరు ప్రతిభ చాటారు. వేదిక్ మ్యాథ్స్‌లో యశ్వంత్, అబాకస్‌లో శివాని జాతీయస్థాయి టాపర్లుగా నిలిచి, అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ నర్సయ్య తెలిపారు. ప్రతినిధులు మారుతి, వినాయక్, శివకుమార్, పాఠశాల ఉపాధ్యాయులు గంగారెడ్డి, పూజిత్ పాల్గొన్నారు.

### డీఎస్పీ ఎంపీ అభ్యర్థి ప్రచారం



జక్రాన్‌పల్లి: మండలంలోని కొలిప్యాక్ గ్రామంలో ఆదివారం ధర్మ సమాజ్ పార్టీ (డీఎస్పీ) ఎంపీ అభ్యర్థి సుమన్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ ఎన్నికల ప్రతులను ఆవిష్కరించారు. నాయకులు మహిపాల్, ప్రేమ్, మహేష్, రమేష్, దాసరి రవి, కిరణ్, నరేష్, తిరుపతి పాల్గొన్నారు.

### ఇండియా కూటమికి సీపీఐ మద్దతు



ఖలీల్‌వాడి: పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమికి మద్దతు తెలుపుతున్నామని, కూటమి అభ్యర్థులను గెలిపించాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య, డివిజన్ కార్యదర్శి వేల్పూర్ భూమయ్య పిలుపునిచ్చారు. నగరంలోని నీలం రామచంద్ర భవన్‌లో ఆదివారం సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. మతం పేరుతో ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్న బీజేపీని ఓడించాలన్నారు. ఇండియా కూటమి అభ్యర్థులను సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ బలపరుస్తుందని వారిని గెలిపించాలని పిలుపునిచ్చారు. నాయకులు శివకుమార్, మురళి, మోహన్, శంకర్, ఎల్లప్ప, రాజు పాల్గొన్నారు.

### మతతత్వ రాజకీయాలు సరికావు



ఖలీల్‌వాడి: బీజేపీ ప్రజా సమస్యలను వదిలేసి, మతతత్వ రాజకీయాలు చేయడం సరికాదని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జాతీయ నాయకులు రాయల చంద్రశేఖర్, కట్టా రమ అన్నారు. కోటగల్లీలోని ఎన్ఆర్ భవన్‌లో సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ (ప్రజాపంథా) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో వారు మాట్లాడుతూ.. నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం నియంతృత్వ పాలన సాగిస్తుందని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో ఎన్డీఏ శక్తులను ఓడించాలని, అందుకోసం పార్టీ శ్రేణులు, ప్రజాస్వామ్యవాదులు కృషి చేయాలన్నారు. నాయకులు వనమాల కృష్ణ, ప్రభాకర్, నరేందర్, రామకృష్ణ, దేవారం, వెంకన్న, రాజేశ్వర్, ముత్తన్న, మల్లేష్, సురేష్, సుధాకర్, సాయగౌడ్, సత్తెక్క, గంగాధర్, మురళి, కిషన్, రమేష్, కిషన్ పాల్గొన్నారు.

# బీజేపీతోనే అవినీతి రహిత పాలన



నగరంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీ అర్వింద్ ధర్మపురి



బీజేపీలో చేరిన నాయకులతో ఎంపీ

- కాంగ్రెస్ అంటేనే దోపిడీకి కేరాఫ్ అడ్రస్
- ఎంపీ అర్వింద్ ధర్మపురి
- నగరంలో జోరుగా ప్రచారం

సుభాష్‌నగర్: బీజేపీతోనే దేశంలో అవినీతి రహిత పాలన సాధ్యమని నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ధర్మపురి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే దోపిడీకి కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తుందని, ఆ పార్టీ నాయకులు దోచుకున్నంత బ్రిటీష్ వారు కూడా దోచుకోలేదని ఆరోపించారు. నగరంలోని 38వ డివిజన్‌లో ఆదివారం ఆయన ఇంటింటికీ బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీ ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు. కాలనీల్లో మహిళలు అడుగడుగునా స్వాగతం పలకగా, జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ.. దేశంలోని ప్రజలందరూ ప్రధాని మోదీని కోరుకుంటున్నారని, అవినీతి కాంగ్రెస్‌ను చీదరించుకుంటున్నారని తెలిపారు. అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ స్రవంతిరెడ్డి, నాయకులు పంచరెడ్డి ప్రవళిక, నాగోళ్ల లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

**బీజేపీలో చేరిక**

సిరికొండ: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు ఆదివారం ఎంపీ అర్వింద్ సమక్షంలో బీజేపీలో చేరారు. రాజేందర్, నర్సయ్య, బాలగంగాధర్, నర్సయ్య, కిషన్, గంగాసాదులకు ఎంపీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు రాజేశ్వర్‌రెడ్డి, రంజిత్‌రెడ్డి, గోపి, మారుతి, శ్రావణ్‌రెడ్డి, కిరణ్, మధు పాల్గొన్నారు.

## మోదీ పాలనలో దేశం అభివృద్ధి

- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

సుభాష్‌నగర్: ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో దేశం అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని, ఒక్క అవినీతి మచ్చ లేకుండా నిరంతరం దేశాభివృద్ధి కోసం పని చేస్తున్నారని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. నగరంలోని 20వ, 24వ డివిజన్‌లలో ఆదివారం ఆయన గడప గడపకూ బీజేపీ ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంచుతూ, ఇళ్లకు స్టిక్కర్లు అతికించారు. అనంతరం ధన్‌పాల్ మాట్లాడుతూ.. ఇటలీ కాంగ్రెస్ నాయకులను నమ్మితే దేశాన్ని నట్టేటముంచడం ఖాయమన్నారు. దేశం సురక్షితంగా, ఆర్థికంగా, సామాజికంగా అన్నిరంగాల్లో బాగుండాలంటే బీజేపీకి ఓటేయాలని కోరారు. కార్పొరేటర్లు ఇప్పకాయల సుమిత్ర, కిషోర్, న్యాలం రాజునాయకులు మహేష్, విశాల్, సాగర్, కస్తూరి కృష్ణ, ఆనంద్, హరీష్‌రెడ్డి, అంబదాస్‌రావు, వెంకటరమణి తదితరులు పాల్గొన్నారు.



24వ డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

# వరి కొయ్యలను కాలిస్తే ముప్పే..

- భూసారం తగ్గుతుందంటున్న వ్యవసాయ అధికారులు
- దిగుబడి తగ్గే అవకాశం
- భూమిలోనే కలియ దున్నితే పంటలకు మేలు



బర్ధిపూర్‌లో కాలిపోతున్న వరికొయ్యలు

నిజామాబాద్ రూరల్: ప్రస్తుతం యాసంగి వరి కోతలు చివరి దశకు చేరుకున్నాయి. పొలం కోసిన తర్వాత రైతులు వరికొయ్యలకు నిప్పు పెడుతున్నారు. దీంతో సూక్ష్మ పోషకాలు నశించి భూసారం తగ్గుతుందని వ్యవసాయ అధికారులు అంటున్నారు. అవగాహన లేక రైతులు వరికొయ్యలకు నిప్పు పెడుతుండటంతో భూసారం తగ్గుతుంది. కొయ్యలకు నిప్పు పెట్టకుండా భూమిలోనే కలియ దున్నాలని అధికారులు సూచిస్తున్నారు. నిప్పు పెడితే దిగుబడి తగ్గే అవకాశం ఉంది.

**నిప్పు పెట్టడంతో కలిగే నష్టాలు**

- వరి కొయ్యలను కాల్చడంతో వాతావరణ కాలుష్యం పెరుగుతుంది.
- విపరీతమైన వేడితో పంట భూమి సారాన్ని కోల్పోతుంది.
- నత్రజని, పాస్పరస్ లాంటి పోషక పదార్థాల శాతం తగ్గి దిగుబడి పడిపోతుంది.
- భూమికి పీచు పదార్థంగా ఉపయోగపడే అవశేషాలు కాలిపోతాయి.
- పంటలకు అవసరమైన ఖనిజ లవణాలు దెబ్బతింటాయి.

**భూసార పరీక్షలు చేయించాలి**

పంట వేసేముందు రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. పరీక్షల ఫలితాల మేరకు ఎరువులు వాడాలి. అనవసరంగా ఎరువులు వాడితే పెట్టుబడి అధికం కావడంతో పాటు, భూమి పాడవుతుందని వ్యవసాయ అధికారులు తెలుపుతున్నారు.

**కొయ్యలకు నిప్పు పెట్టొద్దు**

రైతులు అవగాహన లేక పంట కోసిన అనంతరం కొయ్యలు కాలబెడుతున్నారు. దీంతో భూమిలో ఉన్న సూక్ష్మపోషకాలు నశిస్తాయి. వరికొయ్యలను కాల్చకుండా భూమిలోనే కలియ దున్నాలి.

– హీరాజాదవ్, నిజామాబాద్ రూరల్ ఏవో

## కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్, జెడ్పీటీసీ జగన్

మోపాల్: బూత్ స్థాయి కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గెలుపులో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్ సూచించారు. నగరంలోని కంజర్ గ్రామంలో ఆదివారం బీఆర్ఎస్ బూత్ కమిటీల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వీజీ గౌడ్ హాజరై, ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుపోవాలన్నారు. బీఆర్ఎస్ పాలనను చాలా గ్రామాల్లో ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని, ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కరెంట్ కష్టాలు ఎదురవుతున్నాయని, రైతుబంధు, కల్యాణలక్ష్మీ, తదితర పథకాల్లో జాప్యం జరుగుతందని తెలిపారు. ధర్పల్లి జెడ్పీటీసీ జగన్, మండల అధ్యక్షుడు మొచ్చ శ్రీనివాస్, నాయకులు ముత్యంరెడ్డి, నరేష్ నాయక్, అదరంగి భూమయ్య, ఎంపీటీసీలు శ్రావణ్, ముత్యం, సాయినాథ్, బున్నె భాస్కర్, జనార్ధన్, రామర్తి రవి పాల్గొన్నారు.

## ఆంగ్లభాషపై శిక్షణ తరగతులు



రామేశ్వర్‌గౌడ్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని టీటీడీ కళ్యాణ మండపంలో ఆదివారం ప్రభుత్వ టీచర్లకు ఇంగ్లీష్‌పై శిక్షణ తరతగులు నిర్వహించారు. రాష్ట్ర పరిశోధన విద్యాసంస్థ సహకారంతో విల్ టు కెన్ ఇన్స్‌ట్యూట్ ఆఫ్ ఇంగ్లీష్ డైరెక్టర్ రామేశ్వర్‌గౌడ్ ఆధ్వర్యంలో జిల్లాలోని ఉపాధ్యాయులకు 40 రోజుల ఉచిత ఆన్‌లైన్ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి దాదాపు 400 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రామేశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ.. ఈ తరగతుల యొక్క ముఖ్య ఉద్దేశం గవర్నమెంట్ పాఠశాలలలో చదివే ప్రతి విద్యార్థి కూడా తెలుగు మాట్లాడినట్లుగా ఇంగ్లీష్ మాట్లాడేలా చేయటమన్నారు. ఇప్పటివరకు 28 జిల్లాల్లో దాదాపుగా 47 వేల మంది ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఈ తరగతులను పూర్తి చేశామని, అలాగే ఎస్సీఈఆర్టీ సహకారంతో మొత్తం తెలంగాణలో మిగతా జిల్లాలకు కూడా తరగతులు త్వరలో పూర్తి చేస్తామన్నారు. డీఈవో దుర్గాప్రసాద్‌కు, ఏఎంవో వనితకు, ప్రభుత్వ ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. పీఆర్టీయూ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఉచితంగా మంచి నీళ్లు, మజ్జిగ పంపిణీ చేశారు. జిల్లా అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, వెంకటేశ్వర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### ఓపెన్ విద్య రెగ్యులర్‌తో సమానం



నిజామాబాద్‌అర్బన్: బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ వర్సిటీ విద్య రెగ్యులర్ విద్యతో సమానమని గిరిరాజ్ కళాశాల ప్రిన్సిపాల్ రామ్మోహన్‌రెడ్డి అన్నారు. కళాశాలలో ఓపెన్ వర్సిటీ తరగతులు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఆయన మాట్లాడుతూ.. దూరవిద్యను అభ్యసించే వారు శ్రద్ధగా చదివి ఉత్తీర్ణత శాతం పొందితే మంచి ఉద్యోగాలు లభించే అవకాశం ఉందన్నారు. కో-ఆర్డినేటర్ రంజిత, ఇతర లెక్చరర్‌లు విద్యార్థులు పాల్గొన్నారు.

### ఇండియా కూటమిని ఆదరించాలి



నిజాబామాద్‌నాగరాం: రాబోయే ఎన్నికల్లో ప్రజలు ఇండియా కూటమిని ఆదరించి, కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను భారత్ జోడో అభియాన్ జాతీయ కన్వీనర్ యోగేంద్ర యాదవ్ కోరారు. జిల్లా కేంద్రంలోని న్యూ అంబేడ్కర్ భవన్‌లో ఆదివారం ప్రజాస్వామ్య పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో 'పార్లమెంటు ఎన్నికలు– ఓటర్ల బాధ్యత' అనే అంశంపై ప్రసంగించారు. విద్వేషానికి, మానవహితానికి మధ్య జరుగుతున్న పోరే 18వ పార్లమెంటు ఎన్నికలని ఆయన అన్నారు. నిజామాబాద్‌లో ఇండియా కూటమి అభ్యర్థి గెలవబోతున్నాడని అన్నారు. నాయకులు కిరణ్, సుకుమార్, నర్రరామారావు, షేక్ హుస్సేన్, రామ్మోహన్‌రావు, మల్లు భాస్కర్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## యువతను మోసం చేసిన మోదీని గద్దె దించాలి



తెయూ క్యాంపస్‌లో విద్యార్థులతో మాట్లాడుతున్న ఎన్ఎస్‌యూఐ నాయకులు

తెయూ(డిచ్‌పల్లి): ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి, నెరవేర్చకుండా యువతను మోసం చేసిన ప్రధాని నరేంద్రమోదీని ఈసారి ఎన్నికల్లో గద్దె దించాలని ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి రమేష్ పిలుపునిచ్చారు. తెలంగాణ యూనివర్సిటీ ఎన్ఎస్‌యూఐ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన మొహబ్బత్ కి దుకాణ్ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన యువ, న్యాయ గ్యారంటీలను విద్యార్థులకు వివరించారు. ఈసందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి విద్యార్థులు, యువత మద్దతు తెలిపి, పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నాయకులు బానోత్ సాగర్‌నాయక్, అల్లూర్ రాజేందర్, విజయ్ కుమార్, అశ్విన్, శ్రీను రాథోడ్, మల్లికార్జున్, రాజు, జనార్దన్, మహేష్, సూర్య పాల్గొన్నారు.

## స్విమ్మింగ్‌పూల్‌కు తరలివచ్చిన బాలలు



ప్రభుత్వ స్విమ్మింగ్‌పూల్ వద్ద వేచిఉన్న చిన్నారులు

నిజామాబాద్ నాగారం: నగరంలోని ప్రభుత్వ స్విమ్మింగ్‌పూల్‌లో ఈత కోసం చిన్నారులు భారీగా తరలివచ్చారు. స్విమ్మింగ్‌పూల్‌లో అడ్మిషన్ ఇవ్వాలంటూ ఆదివా రం స్విమ్మింగ్ పూల్‌కు వచ్చి పడికాపులు కలిశారు. ఉదయం నుంచి గంటల తరబడి ఆరుబయట వేచి ఉన్నారు. ప్రవేశాలకు పరిమితి మించిపోవడంతో చాలామంది బాలల నిరాశతో వెనుతిరిగారు.

### కాంగ్రెస్‌లో చేరిక



మోపాల్(నిజామాబాద్‌రూరల్): నగరశివారులోని బోర్గాం(పి) గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మాజీ జిల్లా అధ్యక్షుడు, ఉద్యమకారుడు ఈగ గంగారెడ్డి ఆదివారం కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆయనకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

### శాఖాహారంతో ఆరోగ్యం

నవీపేట: శాఖాహార భోజనంతో ఆరోగ్యంతోపాటు అనేక లాభాలు ఉన్నాయని ధ్యాన పండి తులు లలిత్ మోనాజీ దంపతులు వివరించా రు. మండలంలోని నారాయణ్‌పూర్ గ్రామంలో పిరమిడ్ స్పిరిచ్వల్ సొసైటీ మూవ్‌మెంట్ ఆఫ్ ఇండియా(పీఎస్ఎస్‌ఎం) ఆధ్వర్యంలో ఆ దివారం అహింసాయుత మహాకరణ మెగా శా ఖాహార ర్యాలీ నిర్వహించారు. ప్రతి రోజు ధ్యా నం చేస్తే మానసిక ప్రశాంతత కలుగుతుందని, ఒత్తిడి దూరమవుతుందని వివరించారు. పీఎస్ఎస్ఎం ప్రతినిధులు సాయికృష్ణరెడ్డి, శరత్‌చంద్ర, దయానంద్, అమరవాయి శ్రీనివాస్, ప్రేమసాగర్ పాల్గొన్నారు.

### కాంగ్రెస్‌తోనే ఉద్యోగుల సమస్యలు పరిష్కారం

నిజామాబాద్‌అర్బన్: కాంగ్రెస్‌తోనే ఉపాధ్యాయ, ఉద్యోగుల, పెన్షనర్ల సమస్యలు పరిష్కారమవుతాయని మాజీ ఎమ్మెల్సీ మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. నగరంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పీఆర్సీ మంచి ఫిట్‌మెంట్ సాధించడం, 2డీఏలు రావలంటే కాంగ్రెస్‌ను గెలిపించాలన్నారు. పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**బంగారం ధరలు (10గ్రాములు)**

| | | | |
|---|---|---|---|
| 24 క్యారెట్స్ | 73,200 | వెండి (కిలో) | 85,000 |
| 22 క్యారెట్స్ | 67,525 | | – నిజామాబాద్ బిజినెస్ |

**కూరగాయల ధరలు(రూ.)**

| | హోల్‌సేల్ | రిటైల్ | | హోల్‌సేల్ | రిటైల్ |
|---|---|---|---|---|---|
| టమాట | 20 | 40 | గాజరుగడ్డ | 40 | 60 |
| బెండకాయ | 35 | 60 | పచ్చిమిర్చి | 70 | 100 |
| బీరకాయ | 45 | 70 | దోసకాయ | 20 | 40 |
| దొండకాయ | 20 | 40 | ఆలుగడ్డ | 30 | 50 |
| బీర్నిసుకాయ | 30 | 60 | గోబిగడ్డ | 40 | 60 |
| కాకరకాయ | 50 | 70 | గోబిపువ్వు | 35 | 60 |
| వంకాయ | 25 | 50 | బీట్‌రూట్ | 20 | 40 |
| పాలకూర | 35 | 60 | కరివేపాకు | 40 | 60 |
| మెంతికూర | 20 | 40 | చామగడ్డ | 50 | 70 |
| కొత్తిమీర | 25 | 50 | గోరుచిక్కుడు | 45 | 60 |
| పుదీనా | 35 | 50 | చిక్కుడుకాయ | 60 | 80 |
| క్యాప్సికం | 50 | 80 | | | |

– సుభాష్‌నగర్

**మాంసం ధరలు**

| | | | |
|---|---|---|---|
| చికెన్ | ధరలు | డ్రెస్డ్ | 200 |
| | (కిలోకు) | లైవ్ | 180 |
| స్కిన్‌లెస్ | 240 | మటన్ | 800 |

**వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్**



**ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)**

| | |
|---|---|
| స్క్రీన్-1 | రత్నం (తెలుగు) - 1.30, 4.30, 7.30, 10.30 |
| స్క్రీన్-2 | టిల్లు స్క్వేర్ (తెలుగు) - 1.40 మంజుమ్మల్ బాయ్స్ (తెలుగు) - 10.45, 4.40, 7.30, 10.30 |

**పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)**

| | |
|---|---|
| స్క్రీన్-1 | రత్నం (తెలుగు) - 11.30, 2.45, 6.00, 9.15 |
| స్క్రీన్-2 | గాడ్జిల్లా ఎక్స్ కాంగ్ (3డీ-తెలుగు)- 1.40, మంజుమ్మల్ బాయ్స్ (తెలుగు)-4.20, 10.35, బడే మియా చోటే మియా (3డీ హిందీ)-7.15 |
| స్క్రీన్-3 | మంజుమ్మల్ బాయ్స్ (తెలుగు) - 1.00, టిల్లు స్క్వేర్ (తెలుగు)-4.00, 10.35, ది ఫ్యామిలీ స్టార్ (తెలుగు) - 7.10 |
| స్క్రీన్-4 | ది ఫ్యామిలీ స్టార్ (తెలుగు) - 1.10, కొంచెం హట్‌కే (తెలుగు) - 4.35, మంజుమ్మల్ బాయ్స్ (తెలుగు) - 7.15, 10.40 |
| దేవి | టిల్లు స్క్వేర్ (తెలుగు) |
| నటరాజ్ | హ్యాపీడేస్ (తెలుగు) |
| లలితామహల్ | ది ఫ్యామిలీ స్టార్ (తెలుగు) |
| విజయ్ | రత్నం (తెలుగు) |

### ఘనంగా బోనాల పండుగ



ధర్పల్లి: మండలంలోని దుబ్బాక గ్రామంలో ఆదివారం పెద్దమ్మతల్లి బోనాల పండుగను ముదిరాజ్ కులస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలతో ఊరేగింపు నిర్వహించి, ఆలయానికి చేరుకున్నారు. అనంతరం అమ్మవారికి బోనాలను సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి ఓడి బియ్యం, నైవేద్యాలను సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు.

**బోధన్ మండలంలో..**

బోధన్‌రూరల్: మండలంలోని పెగడపల్లి గ్రామంలో ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో ఆదివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ముదిరాజ్ కులపెద్దలు, మహిళలు బోనాలతో ఊరేగింపు నిర్వహించి గ్రామదేవతలకు మొక్కులు చెల్లించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఆధ్యాత్మికం..



**నేడు శివాలయంలో ప్రత్యేక పూజలు**

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని నవనాథ సిద్ధులగుట్టపై గల శివాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అలాగే స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఆలయ పరిసర ప్రాంతాల్లో పల్లకీసేవ ఉంటుందని కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

**వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపన**



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని మహాలక్ష్మీ మందిర ఆవరణలో ఆదివారం భూలక్ష్మీమాత విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. సర్వ సమాజ్ ప్రజా ఐక్య సమితి ఆధ్వర్యంలో భూ లక్ష్మీ మాత ఆలయాన్ని నిర్మించగా, విగ్రహ ప్రతిష్ఠాపన చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సమాజ్ అధ్యక్ష, కార్యదర్శులు ఆకుల రాజు, కర్తన్ దినేష్, సభ్యులు, సదర్లు పాల్గొన్నారు.

**గంగమ్మ తల్లి జాతర**

కమ్మర్‌పల్లి: మండలంలోని బషీరాబాద్‌లో ఆదివారం గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో గంగమ్మతల్లి జాతరోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా గ్రామం నుంచి ఉత్సవ విగ్రహాలను మహిళలు మంగళహారతులు, డప్పువాయిద్యాలతో వలగొడుగు ప్రదర్శిస్తూ కాడి చెరువు ఆలయం వరకు ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఉత్సవ విగ్రహాలను ఆలయం ఉంచి ప్రత్యేక పూజలు చేశారు.